అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# కన్నుల్లో నీ బొమ్మ చూడూ...

"కన్నుల్లో నీ బొమ్మ చూడు...

-కొండవలస శ్రీనివాసరావు

అది కమ్మని పాటలు పాడు...!!

"మనలాంటి ప్రేమికులను దృష్టిలో పెట్టుకుని వ్రాసిన కవి ఎంత గొప్పవాడు."

అన్నాడు కుమార్.

"కన్నులతో పలుకరించు వలపులూ...

అవి ఎన్నటికీ మరువరాని తలపులూ...

ఈ పాట కూడా ఎంత చక్కగా వ్రాశాడు కవి. బహుశా ఆ కవి కూడా మనలాగే ప్రేమికుడై ఉంటాడు." అంది విజయ.

"అవును విజయా...! కొందరి కళ్ళు కథలకూ. కలలకూ నిలయాలని విన్నాను. అందుకే నాకెప్పుడూ నీ కళ్ళు చూస్తే ఏవో కథలూ. కలలూ గోచరిస్తాయి..." చెప్పాడు కుమార్.

"నీ కళ్ళల్లో నా బొమ్మ చూసుకొని ఇలాగే కాలం గడిపేయాలని ఉంది బావా..." తమకంగా కుమార్‌వైపు చూస్తూ అంది విజయ.

"నా కళ్ళలో నీ బొమ్మ చూసుకొని, ఆ బొమ్మ చెప్పే కమ్మని కథలను గానం చేస్తానంటే అంతకంటే అదృష్టం ఏముంది విజయా..." అన్నాడు కుమార్..

విజయా, కుమార్ బావా మరదళ్ళు. అన్నా చెల్లెళ్ళ పిల్లలు.

కుమార్ చిన్నప్పుడే తల్లిదండ్రులు వంశధారా వరదల్లో చనిపోగా మావయ్య రాఘవయ్యగారి ఇంట్లో ఆయనకుమార్తె విజయతోపాటే పెరిగాడు.

తల్లిదండ్రులు లేని కుమార్ అంటే అత్తా, మావయ్యలకు ఎనలేని అభిమానం, జాలి. తమ కుమార్తె విజయకంటే అధికంగా చూసుకునేవారు.

పిల్లలకు తల్లిదండ్రులు ఉండి వారి సంరక్షణ తక్కువైతే అది ఆ తల్లిదండ్రుల నిర్లక్ష్యం అవుతుంది.

కానీ తల్లిదండ్రుల్లేని కుమార్ వంటి వాళ్ళని ఎంత అభిమానంగా చూసుకున్నా ఆ తల్లిదండ్రుల ప్రేమకు సాటిరాదంటారు.

అందుకే తమ ఏకైక సంతానం విజయతో పాటే మేనల్లుడు కుమార్‌ని కూడా గారాబంగా పెంచారు రాఘవయ్య దంపతులు.

కుమార్ ఎం.ఏ. పాసై గ్రామీణ బ్యాంకు ఆఫీసరుగా సెలెక్టు అయ్యాడు. విజయ బియ్యే పాసైంది. ఇక ఇద్దరికి పెళ్ళిచేసే ప్రయత్నంలో ఉన్నారు రాఘవయ్య దంపతులు.

అంతా అనుకున్నట్లే జరిగితే మరి సమస్యలెందుకు? విజయ. కుమార్‌ల అన్యోన్య జంటను చూసి దేవుడికి కూడా కన్నుకుట్టింది.

అనుకోకుండా ఓ రోజు కళ్ళు తిరిగి పడిపోయాడు కుమార్. హాస్పిటల్లో అన్ని టెస్టులూ చేయించాడు.

"మీ తరపున పెద్దవాళ్ళు ఎవరూ లేరా...?" అడిగాడు డాక్టర్.

"మా అమ్మా నాన్న నా చిన్నతనంలోనే పోయారు సార్. వారికంటే ఎక్కువ అభిమానంతో నన్ను పెంచిన మా అత్తయ్యా, మామయ్య ఉన్నారు. నా కొచ్చిన ట్రబుల్ ఏమిటి? నాతోపాటూ మావయ్యకు చెప్పి వారినికష్టపెట్ట వద్దని మిమ్మల్ని కోరుకుంటున్నాను." ప్రాధేయపడ్డాడు కుమార్.

"ఇటువంటి మంచి కుర్రాళ్ళను ఆ దేవుడు ఎందుకు పుట్టిస్తాడో... అతడికే తెలుసు..." మనసులోనే అనుకుని పెద్ద నిట్టూర్పు వదిలి... "బీ బ్రేవ్ మై బోయ్... ఈ మాత్రలు వాడుతూ ఉండు..." అని ప్రిస్క్రిప్షన్ వ్రాసి



ఇచ్చారు డాక్టర్.

★ ★ ★

"ఏం బావా...? నన్ను పెళ్ళి చేసుకోవా?" కుమార్ రెండు చేతులూ పట్టుకుని అడిగింది విజయ. అనుకోని ఈ ప్రశ్నకు హతాశుడయ్యాడు కుమార్. ఎలాగో తమాయించుకుని.

"అవును విజయా... దగ్గర సంబంధాలు చేసుకుంటే వారికి పుట్టే పిల్లలు ఏదో లోపంతో పుడతారట. అందుకే మనం పెళ్ళి చేసుకోవడం మంచిది కాదని వద్దన్నాను." చెప్పాడు కుమార్.

"ఎందుకు బావా అబద్ధం చెప్తావు? ఈ మాట అనేందుకు నీవెంత బాధను దిగమింగావో నాకు తెలీదనుకున్నావా...? అంతకంటే నీ చేత్తో ఇంత విషం ఇస్తే సంతోషంగా ప్రాణాలు తీసుకొనేదాన్ని. కానీ ఇలాంటి మాయమాటలు చెప్పి నీతోపాటే నన్నుకూడా బాధించకు." అంది విజయ.

"ఎందుకు విజయా అలా బాధపడతావ్? నేను కాకపోతే మరొకరు... మంచివాణ్ణిచూసి పెళ్ళిచేసుకో..." చెప్పాడు కుమార్.

"అసలు నీకేమైంది బావా...? ఇన్నాళ్ళూ నువ్వు చెడ్డవాడివనే నిన్ను ప్రేమించానా... ఆకర్షించీ, అలరించీ, అనురాగాన్ని రెచ్చగొట్టీ ఫలితం అందుకునే సమయంలో నన్ను వదలి దూరంగా పోతావా? నువ్వూ అందర్లా ప్రవర్తించకు బావా..." దుఃఖం కట్టలు తెంచుకురాగా అంది విజయ.

"నిన్ను ప్రేమించానని భ్రమపడ్డావ్ విజయా... నిజానికి అదంతా ఒట్టి నాటకం... నిన్ను మోసం చేయాలనే నిన్ను ప్రేమించినట్టు నటించాను. ఇప్పటికైనా తెలుసుకుని నన్ను మర్చిపోయి మరొక వ్యక్తిని పెళ్ళి చేసుకో...!"

"నివేదో దాస్తున్నావు బావా... నిజానికి నీవు నన్ను మోసం చేయాలనుకుంటే 'నేను నిన్ను ప్రేమించలేదు. మోసం చేయాలనే ప్రేమించినట్లు నటించాను.' అని ఎవరూ చెప్పరు. ప్రేమేదో, మోసంయేదో తెలీని దాన్ని కాదు... ఇన్నాళ్ళ నీ సహచర్యంలో పూర్తిగా ప్రేమనే చవి చూశాను. మరెందుకు ఇలా మాట్లాడుతున్నావో నాకు అంతుపట్టటం లేదు. దయచేసి నువ్వు ఇప్పుడు చెప్పిందంతా అబద్ధమని ఒక్కమాట చెప్పి నన్ను అక్కున చేర్చుకో బావా..." దీనంగా అడిగింది విజయ.

ఇక అక్కడ తనుంటే భరించలేనని తలచిన కుమార్ "నిజంగా నిన్ను ద్వేషిస్తున్నాను విజయా! నన్ను నమ్ము...." బలవంతంగా అన్నట్లు చెప్పి అక్కడి నుండి పరుగులాంటి నడకతో వెళ్ళిపోయాడు.

ఇన్నింతగా ప్రేమించిన బావే ఇలా అంటున్నాడా...? ఏం చేయలేని నిస్సహాయస్థితిలో నిలుచుండి పోయింది విజయ.

కొద్ది నెలల్లోనే సీలేరు ప్రాజెక్టు ఇంజనీరుగా పని చేస్తున్న మోహన్‌తో విజయ పెళ్ళి జరిగిపోయింది.

విజయభర్తతో సీలేరు వెళ్ళిపోయింది. మొదట్లో కుమార్‌ను మరువలేక పోయింది విజయ. కొత్త కాపురం. కొత్త ప్రదేశం, అంతకుమించి భర్త మోహన్ అభిమానం కుమార్‌ని మరపింపచేశాయి విజయకు.

★ ★ ★

అందంగా ఉండేవాళ్ళకు హృదయం ఉండదని ఆ రెండూ ఉండేవాళ్ళకు అదృష్టం ఉండదనేది విజయ విషయంలో సరిపోయింది.

డామ్‌సైట్ నుండి వస్తోన్న మోహన్ జీప్ యాక్సిడెంట్ అయింది. ప్రాణాపాయం లేదుకానీ మోహన్ రెండు కళ్ళూ పోయాయి.

డాక్టర్లు పరీక్ష చేసి "ఎవరైనా నేత్రదానం చేస్తే మోహన్‌కు చూపు వస్తుందని" చెప్పారు డాక్టర్.

★ ★ ★

"మళ్ళీ నిన్ను ఇలా చూస్తాను అనుకోలేదు విజయా. ఈ కొత్త కళ్ళతో నీ రూపాన్ని చూసే అదృష్టం నాకు ప్రసాదించిన మీ బావ కుమార్ ఋణం తీర్చలేనిది." అన్నాడు మోహన్ విజయతో.

"ఏమిటి మీరు అంటోంది...?"

విజయ చెవులనుండి హోరు. బైట గాలిహోరు హెచ్చింది.

"అవును విజయా! మీ బావ కుమార్ మనపాలిట దేవుడే... నా చీకటి బ్రతుకులో వెలుగునింపి తను చీకట్లోకి పోయిన మహానుభావుడు" చెప్పాడు కుమార్.


కళ్ళు పెద్దవిగా చేసి మోహన్ కళ్ళలోకి పిచ్చిగా చూసింది విజయ. "అవును ఆ కళ్ళు తనకు పరిచయమైన కుమార్‌వే...

"కుమార్"... పెద్దగా కేకవేసింది విజయ.

అది ఎవరికి అందనివాడు.

"కన్నుల్లో నీ బొమ్మ చూడు...

"ఎది కన్నుల పాటలు పాడు" అనేది ఎవరికోసమో తెలీదు...?




"మా పిల్లలు ఈరోజు నూతిలో పడిపోయారు. ఏం చెయ్యాలో అర్థం కావట్లేదు" అన్నాడు వంశీ.

"గ్రంథాలయానికి వెళ్ళి 'పిల్లలని పైకి తేవడం ఎలా' అన్న పుస్తకాన్ని తెచ్చి చదువు!" అన్నాడు సురేష్.

-పి.వి.మురళీకృష్ణ,
ఇ.నెం.16-11-418/3/2
ఆంధ్ర లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్-500 036.

## పరిచయం



పేరు : కొండవలస శ్రీనివాసరావు
వయస్సు : 50 సం॥లు
విద్యార్హతలు: బి.ఏ.,బి.ఇడి.
స్వస్థలం : తొలునూరుపల్లె
వృత్తి : టెక్కలిలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాను.
అనుభవం : గత పదమూడేళ్ళుగా సాగిస్తోన్న సాహితీ కృషిలో వందకుపైగా కవితలూ, వ్యాసాలూ, కథలూ అన్ని ప్రముఖ దిన,వార,పక్ష,మాస పత్రికల్లో ప్రచురితమైనాయి. వీటిలో జాతీయ, రాష్ట్రీయ స్థాయిలో కూడా బహుమతిపొందిన కథలున్నాయి.
అభిరుచులు: వాస్తవికతకు అద్దంపట్టే రచనలు చేయటం,చదవటం.


అడ్రస్
కొండవలస శ్రీనివాసరావు, బి.ఏ.,బి.ఇడి.
సర్వమంగళ వీధి.
టెక్కలి - 532 202.